తపస్య సంవత్సరము 15.10.2015

## సాక్షి భావము మరియు సమభావ వారము - 3

**1. స్వమానసము –** నేను పూర్వజుడిని.

– బాబా మహావాక్యాలేమిటంటే, మీరు సర్వ ధర్మాలకు చెందిన ఆత్మలకు పూర్వజులు కావున మీ మనసులో అందరిపట్ల శుభ భావన ఉండాలి... వారు ఏ ధర్మం, జాతి, భాష లేక వర్గంవారైనా కావచ్చు (ఎటువంటి అపకారులు, దుష్టులు లేక క్రూరులు అవ్వచ్చు...)

**2. యోగాభ్యాసం –**

**1. భగవానువాచ –** 'ఆత్మలైన మీరు పూర్వజ స్మృతిలో ఉండి, ఆ నషాతో ఎవరినైనా కలిసినప్పుడు ప్రతి ధర్మంలోనివారు మిమ్మల్ని తమ పూర్వజులుగా, ఇష్ట దైవాలుగా అంగీకరిస్తారు... పూర్వజులైన మీ కర్తవ్యం – బాబా ద్వారా లభించిన శక్తులతో సర్వాత్మల పాలనను చెయ్యడం.'

**2.** నా శిరస్సుపై విశాలమైన కల్పవృక్షం ఉంది... నేను పూర్తి కల్పవృక్షానికి పవిత్రత, శాంతి మరియు శక్తుల వైబ్రేషన్లను ఇస్తున్నాను...

**3.** రోజంతా మధ్య మధ్యలో పూర్వజుడిని అన్న స్థితిలో స్థితి అయ్యి, పరంధామ నివాసిగా అయ్యి, విశ్వానికి లైట్ మరియు మైట్ ఇవ్వండి...

**3. ధారణ - సమ భావము**

– 'ఎవరైతే సాక్షిస్థితి అనే సీట్‌పై సెట్ అయి బాబా తోడును అనుభవం చేసుకుంటారో, వారే అందరితోటి సమభావంతో మెలగగలరు.'

– 'జాతి, లింగం, వయస్సు మొదలైన భేదభావాల నుండి ముక్తి అయ్యి ఈరోజంతా నేను అందరితో సమభావంతో వ్యవహరించానా? విన్న విషయాలను, ముందే ఉన్న అభిప్రాయాలను ఆధారం చేసుకుని కొంతమందితో మంచిగా మరికొంతమందితో చెడుగా వ్యవహరించడం లేదు కదా?? అని తమ వాణి–వ్యవహారాన్ని పరిశీలించుకోండి.

**4. చింతన -**

– సమభావము అంటే ఏమిటి?

– అందరిపట్ల సమభావము ఎలా వస్తుంది?

**5. తపస్వీల కొరకు –** ప్రియమైన తపస్వీకుల్లారా! మనం ఈ ప్రపంచానికి ఆధారమూర్తులం, ఉద్ధారమూర్తులం మరియు పూర్వజ ఆత్మలం... ఈ ప్రపంచమనే నాటకంలో పాత్రధారులందరూ మనతో జోడింపబడి ఉన్నారు... వారందరూ మనకు వచ్చే మంచి/చెడు భావనలకు ప్రభావితం అవుతారు, మనం అందరిపట్ల సమభావాన్ని పెట్టుకోవాలి, శ్రేష్ఠ భావాన్ని పెట్టుకోవాలి.